VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.


# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | గురువారం 21-09-2023 సంపుటి : 06 సంచిక : 22 పేజీలు : 8 వెల : రూ 3-00

# వాడీవేడిగా వాదనలు

## చంద్రబాబును కస్టడీకి కోరుతూ సీఐడీ పిటిషన్..



విజయవాడ: తెదేపా అధినేత, మాజీ సీఎం చంద్రబాబును తమ కస్టడీకి కోరుతూ సీఐడీ వేసిన పిటిషన్‌పై విజయవాడలోని ఏసీబీ కోర్టులో విచారణ కొనసాగుతోంది. చంద్రబాబును ఐదు రోజుల పాటు కస్టడీకి కోరుతూ సీఐడీ తరఫున ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు.చంద్రబాబును అన్ని ఆధారాలతోనే అరెస్టు చేశారన్నారు. 'ఈ కేసుతో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ మరింత విచారించాలి. ఈ కేసులో రికవరీ కంటే కుట్ర కోణాన్ని వెలికితీయడం ముఖ్యం. చంద్రబాబును పూర్తిస్థాయిలో విచారిస్తేనే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. స్కిల్ కేసులో నిధులు ఎక్కడెక్కడికి వెళ్లాయో సమాచారం ఉంది. కేసుకు సంబంధించి పూర్తి వివరాలు రాబట్టాల్సి ఉంది'' అని సుధాకర్ రెడ్డి వాదించారు.మరోవైపు, చంద్రబాబు తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. చంద్రబాబు అరెస్టు ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందన్నారు. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా కస్టడీ కోరుతున్నారని, చంద్రబాబుకు సీఐడీ కస్టడీ అవసరం లేదని లూథ్రా వాదించారు. చంద్రబాబు అవినీతి చేసినట్టు ఎక్కడా ఆధారాల్లేవని.. నాలుగేళ్లుగా ఎవరిని అరెస్టు చేసినా నిధుల దుర్వినియోగం పేరు చెబుతున్నారని.. చంద్రబాబు అరెస్టు కూడా రాజకీయ కుట్రతో జరిగిందేనని కోర్టుకు వివరించారు.

# ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు..



రాష్ట్రంలో రాగల 24 గంటల్లో తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని హైదరాబ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే సూచనలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# విజయదశమి నుంచే విశాఖ నుంచి పరిపాలన: సీఎం జగన్

తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన తాడేపల్లిలో ఈరోజు జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను ఆమోదించింది కేబినెట్.ఈ సందర్భంగా సీఎం జగన్ వచ్చే విజయదశమి నుంచి విశాఖ నుంచే పరిపాలన ప్రారంభిస్తామని తెలిపారు.రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో సీఎం జగన్ అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక బిల్లులకు ఏపీ కేబినెట్ ఆమోదించింది. ఈ సందర్భంగా పరిపాలనా రాజధాని విశాఖ గురించి ప్రస్తావిస్తూ సమావేశంలో సీఎం కీలక ప్రకటన చేశారు. విజయదశమి నుంచే విశాఖ నుంచి పరిపాలన కొనసాగుతుందని అన్నారు. అప్పటి వరకు కార్యాలయాలను తరలించాలని నిర్ణయించారు. విశాఖలో కార్యాలయాల ఎంపికపై కమిటీని నియమించాలని ఆదేశించారు. కమిటీ సూచనల మేరకు కార్యాలయాల ఏర్పాటు ఉంటుందన్నారు సీఎం జగన్. అలాగే ముందస్తు ఎన్నికలు, జమిలి ఎన్నికలపై కేంద్ర నిర్ణయం ప్రకారం ముందుకు సాగుతామన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుతో రాజీవ్ గాంధీ కల నెరవేరింది: సోనియా గాంధీ



దిల్లీ: చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ బిల్లు పై లోక్‌సభలో బుధవారం చర్చ కొనసాగుతోంది.కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ దీనిపై చర్చను మొదలుపెట్టి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ నారీ శక్తి వందన్ అధినియమ్ 2023 బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆమె తెలిపారు."మహిళా రిజర్వేషన్ బిల్లు ను కాంగ్రెస్ సమర్థిస్తోంది. ఇది నాకు చాలా ఉద్వేగభరిత క్షణం. ఈ బిల్లును తీసుకురావడంతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్వప్నం పూర్తిగా నెరవేరింది. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని నా భర్త రాజీవ్ గాంధీ ఆనాడు రాజ్యసభలో బిల్లు తీసుకొచ్చారు. కానీ, అది రాజ్యసభలో 7 ఓట్ల తేడాతో వీగిపోయింది. ఆ తర్వాత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బిల్లును అమల్లోకి తీసుకురాగలిగింది. దాని ఫలితమే, స్థానిక సంస్థల్లో ఇప్పటివరకు దాదాపు 15 లక్షల మంది మహిళలు ప్రాతినిధ్యం వహించగలిగారు'' అని సోనియా గాంధీ తెలిపారు."ఈ బిల్లు ఆమోదం పొందాలని మేం ఆకాంక్షిస్తున్నాం. అయితే, కొన్ని ఆందోళనలు కూడా ఉన్నాయి. మహిళలు రాజకీయ బాధ్యతలు చేపట్టాలని గత 13 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఇంకా ఎంతకాలం వేచిచూడాలి? ఈ బిల్లును తక్షణమే అమల్లోకి తీసుకురావాలి. ఆలస్యమైతే మహిళలకు అన్యాయం జరుగుతుంది. ఈ కోటాలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలి. చట్టం సమర్థ అమలుకు తక్షణమే కులగణన చేపట్టాలి" అని సోనియా గాంధీ కోరారు

# చంద్రయాణ్-3 సక్సెస్‌పై రాజ్యసభలో చర్చ..

## స్పేస్ ప్రైవేటీకరణతో భారీగా ఆదాయం




న్యూఢిల్లీ: రాజ్యసభలో ఇవాళ చంద్రయాణ్-3 సక్సెస్ గురించి చర్చ జరిగింది. చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ మాట్లాడుతూ.. చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన నాలుగోవ దేశం భారత్ అని అన్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్‌ను దింపిన తొలి దేశం మనదే అని తెలిపారు. చంద్రయాన్, మంగళయాన్, ఆదిత్య ఎల్1 మిషన్ల సక్సెస్‌ను ఆయన ప్రస్తావిస్తూ.. ఆకాశం హద్దు కాదు అని, ఇది ఆరంభం మాత్రమే అని ప్రపంచానికి భారత్ చాటిందన్నారు. స్వదేశీ శాటిలైట్లనే కాకుండా, విదేశీ ఉపగ్రహాలను కూడా ఇండియా లాంచ్ చేస్తోందని చైర్మెన్ జగదీప్ తెలిపారు. జవనరి 2018 నుంచి నవంబర్ 2022 వరకు 177 విదేశీ ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు భారత్ 424 విదేశీ శాటిలైట్లను లాంచ్ చేసిందని, దాంట్లో గత 9 ఏళ్లలోనే 90 శాతం శాటిలైట్లను ప్రయోగించినట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ నేత జయరాం రమేశ్ మాట్లాడుతూ.. భారతీయ అంతరిక్ష పరిశోధనలను అభివృద్ధి చేసేందుకు విక్రమ్ సారాభాయ్ .. ఇస్రోను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కేవలం అభివృద్ధి కోసమే ఇస్రో అంతరిక్షాన్ని వాడుకుంటున్నట్లు చెప్పారు. వెదర్ సమాచారం, కమ్యూనికేషన్, గ్రామీణ అభివృద్ధిపై ఇస్రో ఫోకస్ పెట్టిందన్నారు. గత ఆరు దశాబ్ధాల్లో క్రియేట్ చేసిన సామర్థ్యం మీదనే చంద్రయాన్-3 సక్సెస్ ఆధారపడి ఉన్నట్లు జయరాం రమేశ్ వెల్లడించారు.కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. చంద్రయాన్-3 సక్సెస్‌తో శాస్త్రవేత్తలు, సైన్స్ సంబరాలు చేసుకుంటున్నట్లు వెల్లడించారు. భారతీయ శాస్త్రవేత్తల్లో ట్యాలెంట్, సామర్థ్యం అధికంగా ఉన్నట్లు చెప్పారు. గడిచిన 9 ఏళ్లలో అంతరిక్ష శాఖకు బడ్జెట్ 142 శాతం పెరిగినట్లు తెలిపారు. 2013-14 సంవత్సరంలో ఆ శాఖకు కేవలం 5158 కోట్లు మాత్రమే కేటాయించారని, కాని ఇప్పుడు 13 వేల కోట్లకు చేరిందన్నారు.నేషనల్ రీసర్చ్ ఫౌండేషన్ ఏర్పాటు వల్ల చాలా లాభాలు జరిగినట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు.ప్రభుత్వేతర వర్గాల నుంచే ఆ సంస్థకు సుమారు 36 వేల కోట్ల నిధులు వచ్చినట్లు తెలిపారు. అంతరిక్ష రంగంలో ప్రైవేటీకరణ కీలక అంశమని, గడిచిన 10 ఏళ్లలో 389 శాటిలైట్లను ప్రయోగించేందుకు విదేశీ కంపెనీల నుంచి 200 మిలియన్ల డాలర్ల ఆదాయాన్ని ఇస్రో ఆర్జించినట్లు చెప్పారు. భారతీయ అంతరిక్ష పరిశోధనల్లో జత కూడేందుకు అనేక దేశాలు తమ ఆసక్తిని ప్రదర్శిస్తున్నట్లు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.ఇస్రో శాస్త్రవేత్తలకు సరైన సమయంలోనే జీతాలు అందుతున్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తలకు జీతాలు రావడం లేదని కాంగ్రెస్, టీఎంసీ ప్రచారం చేస్తున్నాయని, అసలు మీరు అలా ఎలా ఆలోచిస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

# తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడే 68 చెరువులకు నీరు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం..

## తామే చేశామని ముఖ్యమంత్రిని పిలుచుకురావడం సిగ్గుచేటు బుగ్గన...

## ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి




విభారే న్యూస్ డోన్ ప్రతినిధి (సెప్టెంబర్ 20 ) డోన్ పట్టణంలో బుధవారం తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు జరిగిన విలేకర్ల సమావేశంలో నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ గారు, డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి గారు, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు గారు, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ గారు పాల్గొన్నారు .ఈ సమావేశంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా కే.ఈ.కృష్ణమూర్తి గారు ఉన్నప్పుడు డోన్ నియోజకవర్గంలో సాగునీటికి గాని, తాగునీటికి గాని వర్షాధారం మీద ఆధారపడి రైతులు విలవిల లాడుతున్నారని 68 చెరువుల నీటితో నింపే కార్యక్రమం చేపట్టారని జీవో నెంబర్ 196, 2018లో మంజూరు చేసి 29.08. 2018 భూమి పూజ చేసిన విషయం అందరికి తెలిసిందే, బుగ్గన కు కూడా తెలిసిన విషయమేనని అన్నారు. సివిల్ వర్క్స్ 148 కోట్లు, భూసేకరణ కు 20కోట్లు, విద్యుత్ కు 40కోట్లు మిగతా పనులకు 16.30కోట్లు, ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకువచ్చి 70% పనులను పూర్తి చేసింది కె.ఈ.కృష్ణమూర్తి గారని అన్నారు. పనులన్నీ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేఈ కృష్ణమూర్తి గారు పనులను చేస్తే వీరే పూర్తి చేశారని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారిని పిలుచుకోవచ్చి చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో ఏ చెరువుకు నీటితో నింపావో చెప్పాలని అన్నారు.కేవలం బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ముఖ్యమంత్రి దగ్గర మెప్పు పొందడానికి నిన్నటి సభలో ఆ ఊరికి రోడ్డు వేశాను, ఈ ఊరికి రోడ్డు వేశానని చెప్పుకోవడం జరిగిందని, గత పాలకులు రోడ్లే వేయనట్టు, మనం ఎప్పుడూ రోడ్లమీద తిరగనట్లుబుగ్గనచెప్పడం జరిగిందని అన్నారు. అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు గారికి లోకేష్ బాబు గారికి ప్రజా దారుణం లేదని బుగ్గన చెప్పడం జరిగిందని ,చంద్రబాబు నాయుడు గారు జలదుర్గం గ్రామానికి కి వచ్చినప్పుడు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో కూడా ఆడవాళ్లు ,ప్రజలు ఉండి సభ పూర్తి అయిన తర్వాత వెళ్లిపోయిన్నా విషయం బుగ్గన తెలియదా అన్నారు. మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారికి ,లోకేష్ గారికి ప్రజాదారణ ఉందనే,ఓటమి భయంతో అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా నిన్నటి సభలో బుగ్గన మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంను మోడల్‌నియోజకవర్గంగాచేశానని‌చెప్పుకున్నారని...బుగ్గన డోన్ నియోజకవర్గంను మోడల్ గా చేసింది గంజాయికా, లిక్కర్ కా , మట్కా కా, భూమాఫియా కా ఏ విషయంలో మోడల్ గా చేసింది చెప్పాలనీ ప్రశ్నించారు . డోన్ నియోజకవర్గంలో అభివృద్ధి చేశానని అడ్వర్టైజ్మెంట్లు వేసుకోవడం సిగ్గు చేటని, తమలపాకంత రోడ్డు వేసి తిరిగేది కాదని ఒకసారి కాలనీలలో గ్రామాల్లో వెళ్తే మేము వేసిన సిసి రోడ్లు తప్పా నువ్వు చేసింది ఏమీ లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ గారు, నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున గారు, డోన్ నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ఎర్రమల నాయుడు గారు, అడ్వకేట్ లక్ష్మిశెట్టి కృష్ణప్రసాద్ గారు తదితరులు పాల్గొన్నారు.

# భూహక్కు పత్రాలను పంపిణీ, రీ సర్వే త్వరితగతిన పూర్తిచేయాలి



కర్నూలు జిల్లా సెప్టెంబర్ 20 విభారె న్యూస్.వెబెక్స్ ద్వారా రీసర్వే పనుల పురోగతి పై సర్వే కమిషనర్ సిద్ధార్థ్ జైన్ సమీక్ష. భూహక్కు పత్రాలను పంపిణీ త్వరితగతిన చేపట్టండంతో పాటు భూరక్ష (సరిహద్దు రాళ్లను) వేగవంతంగా పూర్తి చేయాలని సర్వే కమిషనర్ సిద్ధార్థ్ జైన్ జాయింట్ కలెక్టర్ కు సూచించారు. బుధవారం విజయవాడ కమిషనర్ కార్యాలయం నుంచి వెబెక్స్ ద్వారా రీసర్వే పనుల పురోగతి పై సర్వే కమిషనర్ సిద్ధార్థ్ జైన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే కమిషనర్ మాట్లాడుతూ రీసర్వే పనుల వారాంతపు లక్ష్యాలను నిర్దేశించుకొని పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు ప్రింట్ అయి వచ్చిన భూహక్కు పత్రాలను రైతులకు అందజేయాలని అదే విధంగా భూరక్ష (సరిహద్దు రాళ్లను) కూడా వేగవంతంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కు సర్వే కమిషనర్ సూచించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ రీసర్వే పనులలో భాగంగా ఇచ్చిన వారాంతపు లక్ష్యాలను గడువు లోపల పూర్తి చేస్తున్నామని సర్వే కమిషనర్ కు వివరించారు. అదే విధంగా ఫేజ్-3 రీ సర్వేలో భాగంగా 160 గ్రామాలను రీసర్వే జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సర్వే ఏడి విజయ సారథి, కె.ఆర్.సి.సి డిప్యూటీ కలెక్టరు నాగ ప్రసన్న లక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు రమాకాంత్ రెడ్డి,మనోజ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

గురువారం 21-09-2023

## కెనడాతో తెగతెంపులకు సిద్ధం...

భారత్‌– కెనడా మధ్య కాక రగిలింది. విబేధాలు పతాకస్థాయికి చేరుకున్నాయి. ఈ రెండు దేశాలు ఆరోపణలు, ప్రత్యారోపణలు సంధించుకుంటున్నాయి..ఈ విషయంలో భారత్ ఓ అడుగు ముందే ఉంది. ఏకంగా భారత్‌లోని కెనడా దేశ రాయబారికి సమన్లను జారీ చేసింది. ఐదు రోజుల్లో దేశం విడిచి వెళ్లాల్సిందిగా కెనడా సీనియర్ అధికారిని ఆదేశించింది భారత్. అయిదు రోజుల గడువు విధించింది. దీనంతటికీ కారణం కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడ్ చేసిన ప్రకటన. ఇప్పుడు రెండుదేశాల మధ్య ఉద్రిక్తతలకు ప్రధాని ట్రూడ్ చేసిన ఓ ప్రకటన కారణంగా మారింది. భారత దౌత్యవేత్తను కెనడా బహిష్కరించడం.. ఇటు భారత్ సైతం దీటుగా స్పందిస్తూ ఆ దేశ రాయబారిపై వేటు వేయడంతో ఇరు దేశాల దౌత్య సంబంధాలు ఒక్కసారిగా హీటెక్కాయి.ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యలో భారత ఏజెంట్లకు సంబంధాలున్నాయని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించిన నేపథ్యంలో ఇరు దేశాలు ఇతర దేశ దౌత్యవేత్తలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించడంతో భారత్–కెనడా మధ్య సంబంధాలు మరింత సంధిగ్ధంలో పడ్డాయి.ఈ తాజా పరిణామాలు రెండు దేశాల పెట్టుబడులు, వాణిజ్య ఒప్పందాలతో పాటు విద్యపై ఎలాంటి ప్రభావం చూపవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఇరుదేశాల ఆర్థిక సంబంధాలు అనేవి వాణిజ్య అంశాలపై ఆధారపడి ఉంటాయని.. అందుకే వాటిపై ప్రభావం చూపే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు.ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యకు సంబంధించి కెనడా ఒక భారతీయ దౌత్యవేత్తను బహిష్కరించిన కొన్ని గంటల తర్వాత, కెనడాకు చెందిన సీనియర్ దౌత్యవేత్తను దేశం విడిచి వెళ్లాలని భారత్ కోరినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఖలిస్తాన్ మద్దతుదారు హర్‌దీప్ సింగ్ నిజ్జర్‌ను భారత ప్రభుత్వ ఏజెంట్లు హత్య చేశారని ఈ ఏడాది జూన్‌లో కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో ఓ ప్రకటన చేశారు. దీంతో భారత్ సీరియస్‌గా తీసుకుంది.కెనడాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలను భారత్ నిలిపివేయడానికి ఇదే కారణం. 2023 ఆర్థిక సంవత్సరంలో రెండు దేశాల మధ్య వాణిజ్యం 8 బిలియన్ డాలర్లు అంటే 67 వేల కోట్ల రూపాయలు. భారతదేశం నుండి ఎగుమతి మరియు దిగుమతులు రెండూ సమానంగా ఉంటాయి. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో ఎగుమతులు, దిగుమతులు రెండూ భారీగా క్షీణించాయి.సమాచారం ప్రకారం రెండు దేశాల మధ్య పెద్దగా వాణిజ్యం లేదు. అధికారిక సమాచారం ప్రకారం, 2023 ఆర్థిక సంవత్సరంలో.. రెండు దేశాల మధ్య 8 బిలియన్ డాలర్లు అంటే దాదాపు 67 వేల కోట్ల రూపాయల వ్యాపారం జరిగింది. ఎగుమతి, దిగుమతులుగా విభజిస్తే భారత్ 4.11 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను అంటే రూ.34 వేల కోట్లకు పైగా కెనడాకు ఎగుమతి చేసింది. ఆ వస్తువుల గురించి మాట్లాడినట్లయితే.. భారతదేశం నుంచి కెనడాకు ఫార్మాస్యూటికల్స్, ఐరన్ ఉత్పత్తులు, టెలికాం కాంపోనెంట్స్, గార్మెంట్స్, మెరైన్ ప్రొడక్ట్స్, ఆటో కాంపోనెంట్స్, ఐరన్, స్టీల్‌ని ఎగుమతి చేస్తుంది.కెనడా నుంచి భారతదేశం దిగుమతుల ఏం జరుగుతున్నాయో ఓ సారి పరిశీలిద్దాం.. అది కూడా దాని ఎగుమతులతో సమానంగా ఉంటుంది. రెండింటికీ పెద్దగా తేడా లేదు. అధికారిక లెక్కల ప్రకారం చూస్తే.. కెనడా నుంచి భారతదేశం దిగుమతులు 4.17 బిలియన్ డాలర్లు అంటే 35 వేల కోట్ల కంటే కొంచెం తక్కువ. కెనడా నుంచి భారతదేశం బొగ్గు, ఎరువులు, పప్పులు, పల్ప్, అల్యూమినియం వంటి వస్తువులను దిగుమతి చేసుకుంటుంది. నిపుణులను విశ్వసిస్తే, భారతదేశం ఇతర స్నేహపూర్వక దేశాల నుంచి కూడా ఈ వస్తువులను దిగుమతి చేసుకోవచ్చు. ఈ వస్తువులన్నింటికీ భారతదేశానికి ప్రత్యేకంగా కెనడా అవసరం లేదు.మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం గణనీయంగా తగ్గుముఖం పట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో అంటే 2024లో.. కెనడాకు భారతదేశం నుంచి ఎగుమతుల్లో సంవత్సరానికి భారీ క్షీణత ఉంది. అధికర గణాంకాల ప్రకారం, ఈ సంఖ్య 20 శాతం కంటే ఎక్కువ తగ్గి 1.24 బిలియన్ డాలర్లకు అంటే 10 వేల కోట్ల కంటే కొంచెం ఎక్కువ. అధికారిక సమాచారం ప్రకారం, అదే సమయంలో, దిగుమతుల్లో 6.39 శాతం క్షీణత ఉంది . ఈ సంఖ్య 1.32 బిలియన్ డాలర్లు అంటే దాదాపు 11 వేల కోట్ల రూపాయలకు తగ్గింది.ఇదిలా ఉండగా.. జి20 సదస్సు వేళ చోటుచేసుకున్న కొన్ని రాజకీయ పరిణామాలు మాత్రం స్వేచ్ఛా వాణిజ్య సంప్రదింపులకు అడ్డుకట్ట పడినట్లే అని చెప్పవచ్చు. ముఖ్యంగా ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉన్నప్పటికీ అవి తాత్కాలికంగా నిలిచిపోయినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే భారతదేశం–కెనడాల మధ్య తాజా ఉద్రిక్తతలు రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులపై ప్రభావం చూపే అవకాశం లేదని నిపుణులు భావిస్తున్నారు. ఎందుకంటే ఆర్థిక సంబంధాలు వాణిజ్యపరమైన పరిశీలనల ద్వారా కొనసాగుతుంటాయనేది నిర్వివాదాంశం

## కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ క్లాప్ డ్రైవర్ల పెండింగ్ జీతాల ఇవ్వకుంటే క్లాప్ ఆటో లు బంద్. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ డిమాండ్ చేశారు.



కర్నూలు, సెప్టెంబర్ 20 విభారె న్యూస్ : కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ క్లబ్ డ్రైవర్ల పెండింగ్ జీతాలు, అగ్రిమెంట్ ప్రకారం 18,500 జీతం, పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని, వీక్లీ ఆఫ్ లు, గుర్తింపు కార్డులు, పని భద్రత ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 7వ. రోజు పోరాటం క్లాప్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఇస్మాయిల్ ఆధ్యక్షతన కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ దేశాయ్, మారెళ్ల రామాంజనేయులు (విజయ్), పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కర్నూలు నగరాన్నిచెత్త లేని నగరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో స్వచ్ఛంద్రాప్రదేశ్ క్లాప్ ఆటోలను నడిపే డ్రైవరన్నలు పనిచేస్తున్న 4నెలల నుండి 9 నెలల జీతాలు ఇవ్వకుండా పెండింగ్ లో ఉంచడం వలన కార్మికుల కుటుంబాలు పస్తులున్న పనిచేస్తున్నారని తెలిపారు, అగ్రిమెంట్ ప్రకారం ?-18,500/- జీతం ఇవ్వకుండా, తక్కువ జీతాలు ఇస్తూ వారి జీతంలో నుండి ఈఎస్ఐ, పిఎఫ్ కటింగ్ చేస్తున్న ఈఎస్ఐ కార్డు గాని, పిఎఫ్ అకౌంట్లు ఇవ్వకుండా కార్మికులను మోసం చేస్తున్నారని తెలిపారు, కార్మికుల కడుపు కాలి కుటుంబాలను పోషించుకోన లేక అనేక ఇబ్బందులు పడుతూ అప్పులు చేసి బ్రతకవలసి వస్తుందని వారు బాధ వ్యక్తం చేశారు, గత టిడిపి ప్రభుత్వం కార్మికులు నష్టపోయే విధంగా థర్డ్ పార్టీ ఏజెన్సీలో పెట్టిందని విమర్శించిన జగన్ అధికారం చేపట్టిన తర్వాత కార్మికుల కడుపు కొట్టే విధంగా రెడ్డి ఏజెన్సీ లాంటి బినామీ ఏజెన్సీలను ఏర్పాటు చేసి కార్మికుల కడుపు కొట్టడం అంటే మాట తప్పి మనమంతా తిప్పడమే అని వారు విమర్శించారు, అగ్రిమెంట్ ప్రకారము వారాంతపు సెలవులు అమలు చేయాలని ఉన్న అమలు చేయకుండా సెలవు అడిగిన వారిని డబ్బులు ఇచ్చి బదులు డ్రైవర్ని ఏర్పాటుచేస్తేనే సెలవు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని వారు తెలిపారు, చైతన్యంతో కార్మికులు జీతాలు వారి హక్కులు అడగిన కార్మికులను ఏజెన్సీ వారు, మున్సిపల్ అధికారులు వేధిస్తూ పని నుండి అక్రమంగా తొలగిస్తున్నారని అన్నారు, వేధింపుల కారణంగానే ఇద్దరు కార్మికులు చనిపోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వారిని మున్సిపల్ అధికారులు గాని ఏజెన్సీ వారు గాని ఆదుకోన లేదని బాధ వ్యక్తం చేశారు, అక్రమంగా అకారణంగా తొలగించిన రఘును,చరణ్ తేజ లకు డ్యూటీ ఇవ్వకుండా వేధిస్తున్నారని గుర్తు చేశారు,కార్మికులకు పెండింగ్ జీతాలు ఇప్పించి, అగ్రిమెంట్ ప్రకారం జీతం ఈఎస్ఐ,పిఎఫ్, వీక్లీ ఆఫ్ లు,అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోనికి తీసుకొని, పని భద్రత కల్పించాలని అలాగే మున్సిపల్ అధికారులు, రెడ్డి ఏజెన్సీ సూపర్వైజర్ల వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు, ఈ సమస్యలు త్వరగా పరిష్కారం కాకపోతే క్లాప్ ఆటోలు బంద్ చేసి సమ్మె చేయవలసి వస్తుందని వారు హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్లు అందరూ ఆటోలు నిలిపి పాల్గొనడం జరిగింది.

## ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలి

### మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్య మాదిగ... డిమాండ్



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి :- సెప్టెంబర్ 20 బుధవారం మాదిగ లాయర్లతో కలిసి తహసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీతో వెళ్లి అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది నిరసన కార్యక్రమంలో గుండాల ఈశ్వరయ్య మాదిగ గారు మాట్లాడుతూ మా జాతి భవిష్యత్తును కాపాడుకోవాలంటే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ జరగాలని అందుకోసం మాదిగ లాయర్లు మాదిగ జాతి కోసం మేము సైతం అంటూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో పాలుపంచుకున్నారని అన్నారు .ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కొరకు మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో 29 సంవత్సరాలుగా శాంతియుతంగా సుదీర్ఘమైన పోరాటాలు చేస్తున్నాం అయినా ప్రభుత్వాలు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నాయి ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే యస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం ఎస్సీ వర్గీకరణకు మద్దతునిచ్చిన పాలక పార్టీలు నేడు ఓట్ల రాజకీయం కోసం మాదిగలను వంచిస్తున్నాయని మండిపడ్డారు ... బీజేపీ... మేం అధికారంలోకి వస్తే! 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ అని నమ్మించి పదేళ్ల అవుతున్న పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి మేము ఎన్నో విజ్ఞప్తులు రూపం లో అడుగుతూనే ఉన్నాం అయినా పట్టించుకోవడం లేదు ఎస్సీ వర్గీకరణకు కమిషన్లు కూడా వేశారు ఆ కమిషన్లు అనుకూలంగా నివేదికలు ఇచ్చాయి కమిషన్లు పట్టించుకోకుండా కేవలం ఓట్ల రాజకీయ కోసం మాదిగలను వంచిస్తున్నాయి నేడు తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెట్టాడు తన తండ్రి ఎస్సీ వర్గీకరణ నెరవేరాలని ఎన్నో సందర్భాల్లో మాట్లాడారు . కానీ ఇప్పుడు తన తండ్రి ఆశయమైన ఎస్సీ వర్గీకరణకు తూట్లు పొడుస్తూ ముఖ్యమంత్రి మౌనంగా ఉన్నారు ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మాదిగలు కూడా ఓట్లు వేశారన్న విషయం మర్చిపోయారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి తన మౌనం వీడి ఈ నెలలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో నైనా ఎస్సీ వర్గీకరణకు తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరుతున్నాం లేనిపక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నాం ఈ నిరసన కార్యక్రమంలో మాదిగ లాయర్ల ఫెడరేషన్ నాయకులు సదానంద బాబు రవి ప్రకాష్ డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి కె ఈశ్వరయ్య ధర్మారం మద్దయ్య గుండాల శ్యామసుందర్ జీవన్ బాబు చెన్న కృష్ణ కుల్లాయప్పఎంఎస్పీ జిల్లా కో కన్వీనర్ పులి కేశవయ్య మాదిగ జిల్లా ఎమ్మార్పీ ఎస్ ఉపాధ్యక్షులు చిన్నారాయుడు మాదిగ ఎంఎస్పీ మండల నాయకులు గరక మాదన్న మాదిగ గుమ్మకొండ నాగేంద్ర మాదిగ దేవరబండ కంబయ్య మాదిగ ఉంగరాని గుండ్ల హుస్సేనప్ప మాదిగదేవర బండ గ్రామ అధ్యక్షులు ఆర్ రామకృష్ణ మాదిగ వి సురేంద్ర మాదిగ ఆర్ జయ సాయి కిరణ్ మాదిగవంశీకృష్ణమాదిగఆర్ పవన్ కళ్యాణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## 14 నుండి 17 సంవత్సరాల లోపు బాల బాలికలకు స్కూల్ గేమ్స్, క్రీడా పోటీల ఎంపిక.



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 20 విభారె న్యూస్.మంగళవారం నాడు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మండల, నియోజకవర్గ స్థాయి 14 సంవత్సరం నుండి 17 సంవత్సరం లోపు బాలురు, బాలికలు స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలు, సెలక్షన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై క్రీడా పోటీలను రిబ్బన్ కట్ చేసి నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, మున్సిపల్ వైస్ చైర్మన్, కమిషనర్, పట్టణ అధ్యక్షుడు,ఎంఇఓ, కాలేజ్ హెచ్.ఎమ్, పిడి, కౌన్సిలర్లు,ఇన్ చార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానం ను మాత్రమే పునరుద్ధరించాలి

### ఆప్టా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డిమాండ్.

కర్నూలు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 విభారె న్యూస్.బుధవారం రాష్ట్ర మంత్రి మండలి చే ఆమోదించబడిన గ్యారంటీ పెన్షన్ విధానం ఉద్యోగ ఉపాధ్యాయులు అంగీకరించటం లేదు. పేరులో మాత్రమే గ్యారంటీ కలిగి సిపిఎస్ కు మరొక రూపాంతరం గా జి పి ఎస్ ను చెప్పవచ్చును. ముఖ్య మంత్రి అధికారం లో కి రాక ముందు సి పి ఎస్ రద్దు అనే హామీనీ ఈ విధంగా నెరవేర్చుకునేందుకు చేసినట్టుగా ఉంది. వాస్తవంగా వర్తించే వారి మనోభావాలను ఏ మాత్రం పరిగణన లోకి తీసుకోకుండానే బలవంతంగా జి పి ఎస్ ను రుద్దటం ఏ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.దేశం లో అనేక రాష్ట్రాలు పాత పెన్షన్ విధానం వైపు పయనిస్తూ ఉంటే మన రాష్ట్రంలో మాత్రం సి పి ఎస్ పేరు మార్చుకొని అమలు లో వస్తోంది.రాష్ట్రం లో వున్న ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్న ముఖ్య మంత్రి ఉద్యోగ ఉపాధ్యాయ ల పెన్షన్ విషయం లో మరొక మారు పునరాలోచన చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయుల తరపున కోరుతున్నాము.

## పసడి పరుగులు



ముంబై, సెప్టెంబర్ 20, (న్యూస్ పల్స్)ప్రపంచవ్యాప్తంగా పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. బులియన్ మార్కెట్‌లో ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి. సాధారణంగా వివాహాలు, శుభకార్యాలు, పండుగల సమయంలో బంగారం, వెండిని మహిళలు ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. అందుకే అందరి దృష్టి బంగారం, వెండి ధరలపై ఉంటుంది. అయితే, గత కొంతకాలం నుంచి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పెరుగులు పెడుతున్నాయి. తాజాగా, బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. బులియన్ మార్కెట్‌లో బుధవారం ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.55,200 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.60,220 లు గా ఉంది. అయితే, బంగారంపై రూ.170 మేర ధర పెరిగింది. వెండి కిలో ధర రూ.300 మేర పెరిగి రూ.74,800 లకు చేరింది. కాగా.. తెలుగు రాష్ట్రాల్లో.. దేశంలోని ప్రధాన నగరాల్లో పసిడి, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూడండి..ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర రూ.55,350 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి ధర రూ.60,370 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.55,200, 24 క్యారెట్ల ధర రూ.60,220 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,500, 24 క్యారెట్ల ధర రూ.60,550, బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.55,200, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,220, కేరళలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.55,200, 24 క్యారెట్ల ధర రూ.60,220, కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.55,200, 24 క్యారెట్ల ధర రూ.60,220 లుగా ఉంది.హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.55,200 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి ధర రూ.60,220 గా ఉంది. విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.55,200, 24 క్యారెట్ల ధర రూ.60,220 కి చేరింది

## పాత పెన్షన్ విధానంను మాత్రమే పునరుద్ధరించాలి - ఆప్టా

కర్నూలు, సెప్టెంబర్ 20 విభారె న్యూస్ : రాష్ట్ర మంత్రి మండలి చే ఆమోదించబడిన గ్యారంటీ పెన్షన్ విధానం ఉద్యోగ ఉపాధ్యాయులు అంగీకరించటం లేదు. పేరులో మాత్రమే గ్యారంటీ కలిగి సి పి ఎస్ కు మరొక రూపాంతరం గా జి పి ఎస్ ను చెప్పవచ్చును. ముఖ్య మంత్రి గారు అధికారం లో కి రాక ముందు సి పి ఎస్ రద్దు అనే హామీనీ ఈ విధంగా నెరవేర్చుకునేందుకు చేసినట్టుగా ఉంది. వాస్తవంగా వర్తించే వారి మనోభావాలను ఏ మాత్రం పరిగణన లోకి తీసుకోకుండానే బలవంతంగా జి పి ఎస్ ను రుద్దటం ఏ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దేశం లో అనేక రాష్ట్రాలు పాత పెన్షన్ విధానం వైపు పయనిస్తూ ఉంటే మన రాష్ట్రంలో మాత్రం సి పి ఎస్ పేరు మార్చుకొని అమలు లో వస్తోంది. రాష్ట్రం లో వున్న ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్న ముఖ్య మంత్రి గారు ఉద్యోగ ఉపాధ్యాయ ల పెన్షన్ విషయం లో మరొక మారు పునరాలోచన చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయుల తరపున కోరుతున్నాము.

# ఇక బ్రహ్మాణీ..అన్నీ తానై...

రాజమండ్రి, సెప్టెంబర్ 20,నారా బ్రాహ్మణి.. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు కోడలు, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భార్య, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కుమార్తె. ఇప్పటి వరకూ ఆమె రాజకీయ యవనికపై కనిపించలేదు. వినిపించలేదు. కుటుంబ వ్యాపారం చూసుకుంటున్నారు. అయితే తెలుగుదేశం పార్టీకి ఆమె ఒక నాయకురాలిగా ఆవిర్భవించారు. సంక్షోభం నుంచి నేతలు పుట్టుకొస్తారు అన్న నానుడికి నిలువెత్తు సాక్ష్యంగా ఇప్పుడు నారా బ్రాహ్మణి తెలుగుదేశం నాయకురాలిగా ఆవిష్కృతమయ్యారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడిని జగన్ సర్కార్ స్కిల్ స్కాం పేర నిబంధనలను తుంగలో తొక్కి అరెస్టు చేసిన సమయంలో అప్పటి వరకూ ప్రణాళికా బద్ధంగా ఎన్నికలకు సమాయత్తమౌతున్న తెలుగుదేశం పార్టీలో ఒక కుదుపు ఏర్పడింది. జిల్లాల పర్యటనల్లో ఉన్న చంద్రబాబు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్నారు. యువగళం పాదయాత్రలో ఉన్న నారా లోకేష్ పాదయాత్రకు తాత్కాలిక విరామం ఇచ్చి.. తండ్రి అరెస్టుకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో మద్దతు కూడగట్టే పనిలో హస్తినలో ఉన్నారు. మిగిలిన నేతలంతా.. చంద్రబాబు అరెస్టునకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల్లో ఎక్కడికక్కడ బిజీగా ఉన్నారు.ఈ పరిస్థితుల్లో ఇప్పటి వరకూ రాజకీయాల ఊసే ఎత్తని నారా బ్రహ్మణి ధైర్యంగా నేనున్నానంటూ ముందుకు వచ్చారు. భర్త ఢిల్లీలో ఉంటే.. తాను జనంలోకి వస్తానంటూ ముందుకు వచ్చారు. ఒక్క మీడియా సమావేశంతో ఆమె రాష్ట్రంలోనే కాదు, జాతీయ స్థాయిలో అందరి అట్రాక్షన్ ను తన వైపునకు తిప్పుకున్నారు. మీడియా ప్రతినిథుల ప్రశ్నలకు నదురూబెదురూ లేకుండా ఆమె ఇచ్చిన సమాధానాలు అందరికీ ఆకట్టుకున్నాయి. స్పష్టమైన అవగాహనతో జగన్ సర్కార్ తీరును ఎండగట్టిన తీరు బ్రాహ్మణిలోని నాయకత్వ పటిమను ఎత్తి చూపింది. తెలుగుదేశం అధినేత చంద్రబాబును అరెస్టు చేయడంలోని ఔచిత్యాన్ని ఆమె ప్రశ్నించిన తీరు మహామహా రాజకీయ నాయకులనే అబ్బురపరిచింది. భర్త అరెస్టుతో దిగాలు పడిన అత్తగారు భువనేశ్వరికి ఒక పక్క ధైర్యం చెబుతూనే.. మొత్తం పార్టీ శ్రేణులకు కూడా ఆందోళన వద్దు నేనున్నానన్న భరోసా ఇచ్చారు. తెలుగుదేశం అధినేత, మాజీ సీఎం చంద్రబాబు అరెస్టు తర్వాత, ఆయన కుమారుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను కూడా అరెస్టు చేస్తారన్న ప్రచారం జరుగుతోంది.హస్తిన నుంచి రాజమహేంద్రవరం చేరుకోగానే లోకేష్‌ను కూడా అరెస్టు చేసి.. తెలుగుదేశం ధైర్యాన్ని, స్థైర్యాన్నీ నిర్వీర్యం చేసే లక్ష్యంతో జగన్ సర్కార్ పావులు



కదుపుతోందన్న వార్తల నేపథ్యంలో నారా బ్రాహ్మణి ముందుకు వచ్చారు. తన భర్తనూ అరెస్టు చేయవచ్చు.. ఇంకా ఇతర నాయకులను కూడా అరెస్టు చేసినా చేస్తారు. అయినా తెలుగుదేశం బెదరదు, అదరదు అంటూ నినదించారు.ఒక వైపు లోకేష్ ఢిల్లీలో న్యాయకోవిదులతోపాటు, జాతీయ మీడియా ప్రతినిధులుతో వరస భేటీలు అవుతున్నారు. జాతీయ మీడియాలో లోకేష్ లైవ్ టాక్ షోలు, ఇంటర్వ్యూలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. జాతీయ స్థాయిలో బాబు అరెస్టుకు వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా వెల్లువెత్తుతున్న నిరసనలు, జాతీయ మీడియాలో జగన్ సర్కార్ అడ్డగోలు, అరాచక విధానాలను లోకేష్ ఎండగడుతున్న తీరు కేంద్రంపై కూడా చంద్రబాబు అరెస్టుపై స్పందించక తప్పని ఒత్తిడిని రోజురోజుకూ పెంచుతోంది. ఇక మరో వైపు చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తంగా చూస్తే చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా దేశం మొత్తం నిరసన గళం వినిపిస్తున్నది. ఇదంతా ఒకెత్తు అయితే.. నారా బ్రాహ్మణి చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ.. పార్టీ శ్రేణులకు ధైర్యాన్నిస్తూ రాజకీయ యవనికపై అడుగుపెట్టడం తెలుగుదేశం పార్టీకి కొండంత బలాన్ని ఇచ్చిందని చెప్పవచ్చు. తెలుగుదేశం పార్టీకి గత కొంత కాలంగా జూనియర్ ఎన్టీఆర్ దూరంగా ఉంటున్నారన్న వార్తలు.. ఎంత కాదనుకున్నా ఆ పార్టీకి ఒకింత ఇబ్బందికరంగా పరిణమించాయి. జూనియర్ ఎన్టీఆర్ వినా మొత్తం నందమూరి కుటుంబం అంతా తెలుగుదేశం పార్టీతోనే ఉన్నప్పటికీ.. పురంధేశ్వరి ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా ఉన్నారు అది వేరే సంగతి. కానీ జూనియర్ ఎన్టీఆర్ దూరం మాత్రం ఎలా చూసినా తెలుగుదేశం పార్టీ జవాబు చెప్పుకోవలసిన అంశంగా ఇంత కాలం.. అంటే నారా బ్రాహ్మణి మీడియా ముందుకు వచ్చే వరకూ ఉంటూ వచ్చింది. ఆమె రాజకీయ అరంగేట్రం.. రాజమహేంద్రవరంలో మీడియా సమావేశంతో ఘనంగా చేశారు. ఎన్టీఆర్ వారసత్వం మొత్తం తెలుగుదేశం పార్టీతోనే ఉందన్న సంకేతాన్ని ఇచ్చారు. ఎందుకంటే ఆమె వైఫ్ ఆఫ్ లోకేష్ మాత్రమే కాదు.. డాటరాఫ్ నందమూరి బాలకృష్ణ. ఇంత కాలం హెరిటేజ్ వ్యవహారాలు చూసుకునే యువ వ్యాపార వేత్తగా మాత్రమే అందరికీ తెలిసిన బ్రాహ్మణి.. రాజమహేంద్రవరంలో మీడియా ఎదుట స్కిల్ స్కామ్ పేరుతో జగన్ సర్కార్ ఎంత అడ్డగోలుగా, ఎంత అప్రజాస్వామికంగా తన మామ, పార్టీ అధినేత చంద్రబాబును అరెస్టు చేసిందో వివరించిన తీరు.. పొలిటికల్ గా ఆమె పరిణితికి అద్దం పట్టాయి. తన మీడియా సమావేశంలో ఆమె ఎక్కడా ఏపీ సీఎం జగన్ పేరెత్తలేదు. పూర్తిగా చంద్రబాబుపై బనాయించిన కేసులు, వాటి డొల్ల తనం, అరెస్టు వెనుక ప్రస్ఫుటంగా కనిపిస్తున్న కక్ష సాధింపు ధోరణి వంటి అంశాలకే పరిమితమై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టిన తీరు బ్రాహ్మణిలోని నాయకురాలిని ప్రపంచానికి చాటింది. ఉన్నత విద్యావంతురాలైన బ్రహ్మణి విద్యాభ్యాసం మొత్తం ఇంగ్లీషు మీడియం అయినా ఆమె తెలుగు ఉచ్ఛారణ స్పష్టంగా ఉంది. మీడియా ప్రశ్నలకు బదులీయడంలో ఎక్కడా తడబాటు కనిపించలేదు. తొట్రుపాటు కనిపించలేదు. తన భర్త లోకేష్‌ను కూడా అరెస్టు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆయనను కూడా అరెస్టు చేసే అవకాశాలున్నాయనీ, అయినా తామేమీ భయపడేది లేదనీ చాటిన బ్రహ్మణి.. ఒక దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతున్న తెలుగుదేశం పార్టీకి తెలుగుప్రజలంతా అండగా ఉండాలంటూ ఇచ్చిన పిలుపు నేరుగా ప్రజల మనస్సులలో నాటుకుంది.ఆమె ఒక్క పిలుపుతో రా ష్ట్రంలో మహిళాలోకం ఒక ప్రభంజనంలా కదిలారనడానికి రాజమహేంద్రవరంలో బ్రాహ్మణి, భువనేశ్వరి పాల్గొన్న కొవ్వొత్తుల ప్రదర్శన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలే సారథులుగా నిరసన ప్రదర్శనలు హోరెత్తుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలూ భయం వీడి రోడ్లెక్కి బాబుకు మద్దతుగా ఆందోళన బాట పట్టారు. ఇక నెటిజన్లు అయితే నందమూరి తారకరామారావు నిజమైన వారసురాలు బ్రాహ్మణియే అంటూ సామాజిక మాధ్యమంలో పెద్ద ఎత్తున కామెంట్లు పెడుతున్నారు. మొత్తం మీద నారా బ్రాహ్మణి నందమూరి, నారా కుటుంబాల నుంచి వచ్చిన మరో సమర్ధవంతమైన, ప్రతిభామంతమైన నాయకురాలిగా జనం మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నారనడంలో సందేహం లేదని పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు.

## ఉండవల్లి ఇంటికి వాస్తు దోషమా...

గుంటూరు, సెప్టెంబర్ 20, 2014లో అధికారం చేపట్టిన తొలి నాళ్లల్లో బస్సులోనే బస చేశారు చంద్రబాబు. ఇరిగేషన్ ఆఫీస్ కాంపౌండ్‌నే సీఎం కార్యాలయంగా మార్చుకున్నారు. ఆ తర్వాత ఉండవల్లిలోని కరకట్ట నివాసంలోకి మారారాయన. వాస్తు మొత్తం చూసుకునే అందులోకి షిఫ్ట్ అయినట్టు అప్పట్లో చెప్పుకున్నారు. పైగా పక్కనే నది ప్రవహిస్తోంది కాబట్టి అద్భుతమైన వాస్తు అని ప్రచారం జరిగింది. అక్కడే గత ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ అంతా చేపట్టారు బాబు. అయినా ఓడిపోయారు. అది కూడా అలాంటి.. ఇలాంటి ఓటమి కాదు. తెలుగుదేశం పార్టీ తన చరిత్రలోనే లేనంతగా 23 స్థానాలకే పరిమితమైంది. దీంతో అప్పట్లోనే చంద్రబాబు నివాసం ఉంటున్న కరకట్ట ఇంటి వాస్తు గురించి చర్చించుకున్నారు. అయితే.. అప్పట్లో జగన్ సర్కార్ వచ్చీ రావడంతోనే? అక్రమ కట్టడం అంటూ ప్రజా వేదిక కూల్చేయడం.. దాని శిథిలాలు కూడా తొలగించకపోవడంతో కొంత ప్రెస్టేజీయస్‌గా తీసుకున్న చంద్రబాబు కరకట్ట ఇంటిలోనే కంటిన్యూ అవుతున్నారు. ఇప్పుడు చంద్రబాబు అరెస్ట్ సందర్భంగా మరోసారి ఆ ఇంటి వాస్తు చర్చనీయాంశం అయింది.తన నాలుగు దశాబ్దాలకు పైబడ్డ రాజకీయ జీవితంలో చంద్రబాబు ఇలాంటి అనుభవాన్ని ఎదుర్కోవడం ఇదే మొదటి సారని, తక్షణమే ఆయన ఉండవల్లి నివాసాన్ని ఖాళీ చేయాలంటూ సోషల్ మీడియాలో ఓ పోస్టింగ్ తెగ సర్కులేట్ అవుతోంది. బాబు ఆ బంగ్లాలో ఉండడం మొదలుపెట్టినప్పటి నుంచి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అమరావతి ప్లాన్ మధ్యలోనే ఆగిపోయిందని, అక్కడే ఉండి ఎన్నికలను ఎదుర్కొని ఓడిపోయారని, 2019 తరువాత, అన్ని రకాల అవమానాలను ఎదుర్కొన్నారని, దానికి కొనసాగింపుగానే ఇప్పుడీ అరెస్ట్ జరిగిందని, ఈ బంగ్లాలో ఉంటూ 2024 ఎన్నికలకు వెళ్లకూడదన్నది ఆ పోస్టింగ్ సారాంశం. అయితే ఈ తరహాలో సోషల్ మీడియా పోస్టింగులు పెట్టేవారు.. మిత్రులో.. ప్రత్యర్థులో అన్నది కూడా అర్థం కావడం లేదట. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని చూసి ఇంటిని ఖాళీ చేస్తే.. అదో నెగెటివ్ చర్చకు దారి తీసే ప్రమాదం లేకపోలేదని అంటున్నారు కొందరు.వాస్తు దోషాలను కొట్టి పారేయలేమని.. కానీ, ఇప్పుడు ఏ స్టెప్ తీసుకున్నా దాన్ని భూతద్దంలో చూసే బ్యాచ్ ఎక్కువైపోయారనేది టీడీపీ నేతల వాదన. ఇప్పుడు ఇల్లు మారిస్తే అదో రకమైన ట్రోలింగ్సుకు దారి తీసే ప్రమాదం లేకపోలేదని అంటున్నారు. అయినా ఎన్నికల్లో ఓటమి తర్వాత చంద్రబాబు హైదరాబాదులో ఉంటున్నారని, ఏపీకి వచ్చినప్పుడు నివాసం ఉంటున్నా.. కాపురం ఉన్నది హైదరాబాదులోనే కదా అన్నది వాళ్ళ వెర్షన్. ఉండవల్లి నివాసం ఓ రకంగా చూస్తే గెస్ట్ హౌస్ లాంటిదే తప్ప ఆయన సొంతిల్లు కాదు కదా అని ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ వాస్తు అంశాన్ని.. చంద్రబాబు కుటుంబం ఏ కోణంలో చూస్తుందో తెలీదు. వాళ్ళ స్పందనను బట్టే తదుపరి నిర్ణయం ఉంటుందని అంటున్నారు.

## అతి వేగంగా వస్తున్న టక్టర్ టిప్పర్ డి

మైలవరం ,ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడం తోలుకోడు మధ్యలో వాహన సోధకులు భయపడే విధంగా అతి వేగంగా వస్తున్న టక్టర్ టిప్పర్ లారీ ఎదురు ఎదురుగా డి కొనటం జరిగింది బైక్ పై వెళ్తున్న వారు ఇచ్చిన సమాచారంతో టక్టర్ డ్రైవర్ టిప్పర్ డ్రైవర్ ఇద్దరు అతి వేగంగా రావటంతో ఈ ప్రమాదం జరిగింది అని అన్నారు ఈ అక్షిడెంట్ లో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు వాహనాలు రోడ్ కి అడ్డంగా ఉండటంతో అటు ఇటు రాకపోకలు స్తంభించాయి అని ఈవిధంగా తెలియజేశారు...

# పవన్ రోడ్ మ్యాప్.. రెడీయేనా

విజయవాడ, సెప్టెంబర్ 20, ఏపీ రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ పాత్ర ఏమిటన్నది నిన్న మొన్నటి వరకు క్లారిటీ లేదు. రాజకీయంగా తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నా పవన్ కళ్యాణ్ పక్కా రోడ్ మ్యాప్‌తోనే ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తోంది. ఏపీ రాజకీయాల్లో పవన్ ప్రాధాన్యత క్రమంగా పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. పార్టీ పెట్టిన పదేళ్లలో పవన్ కళ్యాణ్ రాజకీయంగా దక్కించుకున్నది ఏమి లేకపోయినా ప్రత్యర్థుల విమర్శల్ని మాత్రం భరించాల్సి వచ్చింది. జనసేన రాజకీయ పార్టీగా పురుడు పోసుకుని పదేళ్లలో పెద్దగా సాధించింది ఏమి లేదు. పవన్ కళ్యాణ్ అసెంబ్లీకి కూడా ఎన్నిక కాలేకపోయారు. ప్రత్యర్థుల విమర్శలు, ఆరోపణలు, తిట్లు, శాపనార్థాలు ఇవన్నీ రాజకీయంగా పవన్ కళ్యాణ్‌ను రాటు దేలేలా చేసినట్టున్నాయి.2014లో రాష్ట్ర విభజన సమయంలో పార్టీని ఏర్పాటు చేసిన పవన్ కళ్యాణ్, విభజన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో బీజేపీ-టీడీపీ కూటమికి మద్దతిచ్చారు. ఆ ఎన్నికల్లో ఆ కూటమి గెలిచింది. 2019లో వామపక్షాలతో కలిసి నేరుగా ఎన్నికల్లో పోటీ చేసిన పవన్ కళ్యాణ్ కేవలం 6శాతం ఓట్లకు పరిమితం కావాల్సి వచ్చింది. ఒకే ఒక్క అసెంబ్లీ స్థానంలో గెలుపొందారు. పవన్ పోటీ చేసిన రెండు చోట్ల ఓటమి పాలయ్యారు.2019 తర్వాత బీజేపీతో మళ్లీ జత కట్టిన పవన్ కళ్యాణ్ తన బలాన్ని క్రమంగా పెంచుకోవడానికి ప్రాధాన్యత ఇచ్చారు. రాజకీయంగా పవన్ బలం ఎంత అని సందేహించిన వారికి ఇప్పుడు పవన్ ఏదో చేస్తాడనే అభిప్రాయం కలిగించాడు.ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలనివ్వనంటూ దాదాపు ఏడాదిన్నర క్రితం పవన్ తొలిసారి ప్రకటించాడు. అప్పటికి బీజేపీతో పవన్‌కు బంధం ఉన్నా ఆయన మాటల్లో స్పష్టత లేదని అంతా భావించారు. 2014 ఎన్నికల్లో కాపు ఓట్లను బీజేపీ-టీడీపీ కూటమికి మళ్లించడంతో పవన్ పాత్ర కూడా గణనీయంగా ఉంది. 2019లో ఓటమికి కమ్మ, బీసీ ఓట్లలో చీలిక కారణమనే స్పష్టత కూడా పవన్‌కు వచ్చింది.విశాఖపట్నంలో పవన్ కళ్యాణ్ పర్యటన అడ్డుకున్న సమయంలో జనసేన-టీడీపీల మధ్య మళ్లీ స్నేహం చిగురించింది. పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా టీడీపీ నాయకుడు చంద్రబాబు విజయవాడ నోవాటెల్ హోటల్లో పరామర్శించారు. ఆ తర్వాత చంద్రబాబుతో హైదరాబాద్‌లో పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. రాజకీయ పొత్తుల గురించి ఈ సమావేశాల్లో ఎక్కడా ప్రస్తావనకు రాలేదు.ఓ వైపు బీజేపీని రోడ్ మ్యాప్ అడుగుతూనే టీడీపీని కూడా తమతో కలుపుకోవాలని పవన్ చూస్తున్నాడని ప్రత్యర్థుల నుంచి విమర్శలు ఎదురయ్యాయి. టీడీపీ పవన్ కళ్యాణ్ దత్తపుత్రుడంటూ వైసీపీ ఆరోపించింది. "తనకు ముఖ్యమంత్రి పీఠంపై కోరిక లేదని ఓసారి, అవకాశం వస్తే ముఖ్యమంత్రి పదవి వెదుక్కుంటూ వస్తుందని మరోసారి.. గతంలో టీడీపీ అధికారంలోకి రావడానికి తాను సహకరించానని, ఈసారి తమకు అవకాశం ఇవ్వాలని ఇంకోసారి.."తానేమి అనుకుంటున్నాడో స్పష్టత ఇవ్వకుండానే సమయానుకూలంగా పవన్ ఇటీవలి కాలంలో మాట్లాడేవాడు. "ముఖ్యమంత్రి పదవి తమకు దక్కాల్సిందేనని పవన్ కళ్యాణ్ బలంగా చెప్పినప్పుడు అతనితో బేరం కుదిరే పని కాదని టీడీపీ భావించింది". అధికారాన్ని పంచుకోడానికి, ముఖ్యమంత్రి పీఠాన్ని వదులుకోడానికి ఆ పార్టీ నేతల నుంచి పెద్దగా సానుకూలత రాలేదు. 2019 ఎన్నికల్లో 40శాతం ఓట్లు దక్కించుకున్న టీడీపీ, 6శాతం ఓట్లకు పరిమితమైన జనసేనతో అధికారాన్ని పంచుకోవడమనే ఆలోచన కూడా చాలా మంది టీడీపీ నేతలకు రుచించలేదు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి.చంద్రబాబు అరెస్ట్ తర్వాత ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. చంద్రబాబు ఎంత కాలం జైల్లో ఉండాల్సి వస్తుందనే దానిపై ఎవరికి స్పష్టత లేదు. కానీ చంద్రబాబు జైలుకు వెళ్లిన వెంటనే ములాఖత్‌లో ఆయన్ని పరామర్శించిన పవన్ కళ్యాణ్ బయటకు రాగానే టీడీపీ-జనసేన కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తుందని ప్రకటించారు. నిన్న మొన్నటి వరకు టీడీపీ-జనసేన పొత్తు కుదిరితే పవన్ కళ్యాణ్ పార్టీకి ఎన్ని సీట్లు కేటాయించాలనే విషయంలో బేరాలు ఆడాలనే ఆలోచనలో టీడీపీ ఉండేది.ఇప్పుడు తమ పార్టీకి ఎన్ని సీట్లు ఎక్కడ కావాలో డిమాండ్ చేసే పరిస్థితికి పవన్ కళ్యాణ్ జనసేన వచ్చింది. చంద్రబాబు తర్వాత టీడీపీని ముందుండి నడిపించే నాయకుడెవరు కనిపించడం లేదు. చంద్రబాబుతో పాటు నారా లోకేష్‌ను కూడా

అరెస్ట్ చేస్తారని ఆ పార్టీ అనుమానిస్తోంది. అదే జరిగితే టీడీపీ-జనసేన కూటమిని ఎన్నికలకు నడిపించాల్సిన బాధ్యత కూడా పవన్ కళ్యాణ్‌దే అవుతుంది. నిన్న మొన్నటి వరకు టీడీపీ ఇచ్చిన సీట్లతో సర్దిపెట్టుకోవాల్సి ఉంటుందనే భావన నుంచి కోరిన సీట్లను దక్కించుకునే వ్యూహం కనిపిస్తోంది. పవన్ డిమాండ్లకు టీడీపీ తప్పనిసరిగా తలొగ్గాల్సి రావొచ్చుజనసేన-టీడీపీ-బీజేపీల మధ్య నడుస్తున్న రాజకీయాలను గమనిస్తే ఏపీ రాజకీయ పరిణామాలపై బిజెపి హైకమాండ్ అంటీ ముట్టనట్టుగానే వ్యవహరిస్తోందా లేక తెరవెనుక పావులు కదుపుతున్నది కమలం పార్టీ పెద్దలేనా అనే అనుమానాలు కూడా కలుగుతాయి. గత మూడు నాలుగు నెలలుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే బీజేపీ పాత్రను సందేహించాల్సి ఉంటుంది.దక్షిణాదిన బిజెపికి మద్దతు మినహా సంతబలం లేదన్న వాస్తవాన్ని మార్చేందుకు బిజెపి ప్రయత్నిస్తున్నట్లు భావించాల్సి ఉంటుంది. 2024కి కాకపోయినా 2029కల్లా తమకంటూ కొంత బలాన్ని ఏర్పరచుకునేందుకు తమిళనాడు సహా ఆంధ్రప్రదేశ్ లోనూ ప్రయత్నిస్తున్నట్టే కనిపిస్తోంది.తమిళనాడులో రెండు ప్రాంతీయ పార్టీల మధ్య నెమ్మదిగా బిజెపి కూడా ఉంది అనే చర్చ తీసుకొచ్చింది.అదే ప్రయత్నం ఆంధ్ర ప్రదేశ్ లోనూ ప్రారంభమైంది. ఒక్క శాతం ఉన్న తమ ఓటుకు ఆరు శాతం ఉన్న పవన్ కళ్యాణ్ పార్టీని జత చేసుకుని ఇప్పుడు దాన్ని మరింత పెంచుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించడం బీజేపీ వ్యూహమైతే ఏపీ రాజకీయాలు మున్ముందు రసవత్తరంగా ఉండొచ్చు. ఈ మొత్తం ఆటలో టీడీపీ భవిష్యత్ ఏమిటనేది కూడా చర్చనీయాంశమే.

# ఏసీలో పాములు

ఒంగోలు, సెప్టెంబర్ 20, పాములకు ఈ మధ్య తమ అవాసాల మీద బోర్ కొట్టినట్టు ఉంది. ఊరికే.. జనావాసాల్లోకి వెళ్తే.. ఎలా ఉంటుందని అనుకున్నదే తడవుగా.. ఇళ్లల్లో, పొలాల్లో, జనాల మధ్య దర్శనమిస్తున్నాయి. ఇక అలా పాములు తమ మధ్య ప్రత్యక్షం కావడంతో.. దెబ్బకు భయభ్రాంతులకు గురవుతున్నారు మనుషులు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. మనం కూడా చూస్తూనే ఉన్నాం. ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉన్నాయి. ఇక ఆ కోవకు చెందిన ఓ సంఘటన ఆంధ్రప్రదేశ్‌లో చోటు చేసుకుంది. అదేంటో వింటే.. మీరు కచ్చితంగా గజగజ వణికిపోవడం ఖాయం.మీరు మీ ఇంట్లోని ఏసీ వాడటం మానేశారా.? అయితే దాన్ని తిరిగి వాడే సమయంలో జాగ్రత్తగా పరీక్షించండి. ఏసీలో పాములుంటాయి తస్మాత్ జాగ్రత్త. ఇదేంది.! ఇలా కూడా జరుగుతాయా.? ఏసీలో పాములు ఎందుకుంటాయని అనుకుంటున్నారా..? అవునండీ ఇది నిజమే.. ఇటీవల కాలంలో ఏసీల్లో పాములు తలదాచుకుంటున్న విచిత్ర ఉదంతాలు అక్కడక్కడా వెలుగులోకి వస్తున్నాయి. అలాంటి మరో ఉదంతమే ప్రకాశం జిల్లాలో వెలుగు చూసింది. తాజాగా ఓ ఇంట్లోని ఏసీలో ఐదడుగుల పాము కనిపించడంతో ఆ కుటుంబ సభ్యులు వణికిపోయారు. దెబ్బకు స్నేక్ క్యాచర్‌ను ఆశ్రయించారు. ప్రకాశం జిల్లా కొమరోలు మండలం క్రిష్ణంపల్లి గ్రామంలో విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. సురేష్ అనే వ్యక్తి ఇంటిలో ఐదు అడుగులకు పైగా ఉన్న ఓ పాము హల్చల్ చేసింది. ఇంటిలోని ఏసీలో పాము దూరి ఉన్న విషయాన్ని కుటుంబసభ్యులు గుర్తించారు. గత కొద్దిరోజులుగా సురేష్ ఏసీని వినియోగించడం లేదు. ఎండలు తగ్గాయన్న ఉద్దేశ్యంతో గత నెల రోజులుగా సురేష్ ఏసీ వాడకుండా ఆపేశాడు. అయితే మళ్లీ గత వారం రోజులుగా ఎండలు మండిపోతుండటంతో ఏసీ వేద్దామని ఆన్ చేశాడు. అంతే అప్పటివరకు ఏసీలో చల్లగా కునుకు తీస్తున్న పాము ఒక్కసారిగా ఏసీ వింగ్స్ నుంచి బయటకు వచ్చేసంది. ఏసీలో నుంచి చల్లగాలి వస్తుందని ఎదరుచూసిన సురేష్ కుటుంబ సభ్యులకు అనుకోని అతిధిలా ఏసీ నుంచి పాము బయటకు రావడంతో ఖంగుతిన్నారు. పామును చూసిన సురేష్ కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనలు చెందారు. ఏసీ నుంచి బయటకు వచ్చిన పాము కిటికీ నుంచి బయటకు పరుగు తీసింది. దీంతో సురేష్ కుటుంబ సభ్యులు దెబ్బకు ఊపిరి పీల్చుకున్నారు. మరి మీరు కూడా ఓసారి ఏసీ తిరిగి ఆన్-చేసేటప్పుడు జర జాగ్రత్త సుమీ..!

# గంజాయి సాగు..బహు బాగు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 20, ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో గంజాయి స్మగ్లర్లు బరితెగించారు. పోలీసులు కళ్లు గప్పి తప్పించుకోవాలని పుష్ప స్టైల్ లో ప్లాన్ చేశారు. పారిపోతూ నడుస్తున్న వాహనం నుంచే పోలీసు వాహనానికి అడ్డంగా.. గంజాయి బస్తాలను రోడ్డుపై పడేశారు. హై స్పీడ్ లో పారిపోతున్న స్మగ్లర్లకు పోలీసులు చుక్కలు చూపించారు. అయితే చివరికి గంజాయిని వదిలి స్మగ్లర్లు పరారయ్యారు. సినిమా ఫక్కీలో సాగిన ఈ చేజింగ్ లో రెండు వాహనాలతో గంజాయిని సీజ్ చేశారు పోలీసులు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో చిత్రకొండ బ్లాక్ పడ్ ఫాదర్ పంచాయితీ రేకపల్లి గ్రామంలో స్మగ్లర్లు గంజాయి కొనుగోలు చేసి బొలెరో వాహనంలో లోడ్ చేశారు. ఏపీ 07 టి కే 0466 రిజిస్టర్ నెంబర్ గల వాహనంలో తరలించడానికి సిద్ధం చేశారు. ఈలోగా చిత్రకొండ పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక బొలోరో పికప్ వాహనం వేగంగా రావడం ప్రారంబించింది. ఈ వాహనంను ఆపడానికి పోలీసులు ప్రయత్నించారు. అయితే పోలీసులను చూసి వాహనాన్ని ఆపకుండా స్పీడ్ గా ముందుకు వెళ్లిపోయారు. చిత్రకొండ పోలీసులు పోలీసులు ఆవాహనంను వెంబడించారు. స్మగ్లర్లు వాహనంను ఆపకుండా వాహనంలో గంజాయి బ్యాగులను రహదారిపై పడేశారు. వాటిని తప్పించుకుంటూ హై స్పీడ్ లో పోలీసులు ముందుకు సాగారు. ముందు వాహనంలో స్మగ్లర్లు.. వెనుక పోలీసులు.

# ఇక మోడీతో వాట్సాప్ చేసుకోవచ్చు..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20, ప్రధాని నరేంద్ర మోదీ వాట్సాప్ ఛానెల్‌లో చేరారు. ఇది ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా పరిచయం చేయబడిన కొత్త ఫీచర్. వాట్సప్ ఛానెల్ సహాయంతో.. ప్రజలు వన్-వే ప్రసార ఛానెల్‌ని ప్రారంభించవచ్చు. దీంతో ఒకేసారి చాలా మందితో కనెక్ట్ అవ్వొచ్చు. ఇప్పుడు మీరు వాట్సాప్‌లో కూడా ప్రధాని మోదీకి సంబంధించిన అప్‌డేట్‌లు, పోస్ట్‌లను చూడవచ్చు. ఈ ఫీచర్ ఎలా పనిచేస్తుందో చూద్దాం.. మరి దీనిపై ప్రధాని ఏం చెప్పారో? ఇక్కడ మనం తెలుసుకుందాం..వాట్సప్ ఛానెల్ అనేది వన్-వే ప్రసార సాధనం. దీనితో, నిర్వాహకుడు టెక్స్ట్, ఫోటో, వీడియో, స్టిక్కర్, పోల్ ద్వారా ఒకేసారి చాలా మంది వ్యక్తులతో కనెక్ట్ కావచ్చు. మీరు ఈ ఫీచర్‌ని వాట్సప్ కొత్త ట్యాబ్‌లో చూడవచ్చు. అక్కడే అప్‌డేట్ చేసుకోవచ్చు. వాట్సాప్ ఛానెల్‌ని ప్రారంభించినప్పుడు.. భారత క్రికెట్ జట్టు, పలువురు బాలీవుడ్ నటులు వాట్సాప్ ఛానెల్‌తో లింక్ అయ్యారు.వాట్సాప్ ఛానెల్‌లో ప్రధాని మోదీ కూడా పోస్ట్ చేశారు. ప్రధాని మోదీ తన క్యాప్షన్‌లో ఇలా రాసుకున్నారు. వాట్సాప్ సంఘంలో చేరినందుకు థ్రిల్డ్..! మా నిరంతర సంభాషణ ప్రయాణంలో ఇది మరో మెట్టు. ఇక్కడ కనెక్ట్ అయి ఉండనివ్వండి! కొత్త పార్లమెంటు భవనం చిత్రం ఇక్కడ ఉంది. ఈ పోస్ట్‌లో ప్రధాని మోదీ కొత్త పార్లమెంట్ భవనం చిత్రాన్ని షేర్ చేశారు.

## దళిత ద్రోహి సీఎం జగన్ : తిక్కారెడ్డి



మంత్రాలయం, సెప్టెంబర్,20, (విభారేన్యూస్ )దళితుల ద్రోహి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మంత్రాలయంలో టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ రిమాండ్ ను నిరసిస్తూ టీడీపీ శ్రేణులు రిలే నిరహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులందరూ రాబోయే రోజుల్లో సీఎంను జగన్ ను ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఇందులో టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏబు, అబ్రహం, శివ, రవికుమార్, పేతురు, తదితరులు ఉన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లపై కీలక సూచనలు:ఎస్ఐ వేణుగోపాల్ రాజు



మంత్రాలయం, సెప్టెంబర్,20, (విభారేన్యూస్) :మండలంలో వివిధ గ్రామాల ప్రజలు వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ వేణుగోపాల్ రాజు సూచించారు. ఈ సందర్భంగాఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో కొలువుదీరిన వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ పోలీసుశాఖనిబంధనలుపాటించి సహకరించాలని ఎస్ఐ కోరారు

## త్రాగడానికి గుక్కడు నీళ్ళు ఇవ్వండయ్యా ప్రజలు ఆవేదన పట్టించుకోనని అధికారులు



పెద్దకడబూరు సెప్టెంబరు20 :గ ( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలం చిన్నతుంబళం గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయం దగ్గర నుండి పైకోట వరకు త్రాగడానికి నీళ్లు లేవుగత రెండు రోజులు గా కాలని వాసులు త్రాగడానికి నీళ్ళు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ విషయంపై అధికారులకు సర్పంచ్ కు విన్నవించిన మా గోడు పట్టించుకోవడం లేదన్నారు మా సమస్య పై అధికారులు సర్పంచ్ వెంటనే స్పందించి బాగు చేయించాలని కోరారు

## నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

పెద్దకడబూరు సెప్టెంబరు 20 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం కేంద్రంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం ఏర్పాట్లను బుధవారం తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, ఎస్ఐ మహేష్ కుమార్, ఆర్ఎస్ఐ మహేష్ వీఆర్వో వీరారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నిమజ్జన ఊరేగింపును మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించాలని ఆదేశించారు. నిమజ్జన ఊరేగింపులో పోలీసు శాఖ సూచించిన నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొన కూడదని హెచ్చరించారు.



# వీధివిక్రయదారులకు షెడ్లు ప్రభుత్వం ఉచితంగా నిర్మించాలి

### ఏపీ వీధివిక్రయదారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్



కర్నూలు, సెప్టెంబర్ 20 విభారె న్యూస్ :కర్నూలు నగరంలో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ నందు వీధివిక్రయిదారుల సమావేశం జరిగినది ఈ సమావేశమునకు ఏపీ వీధివిక్రయిదారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ .వెంకటేశ్వరరావు ముఖ్యులుగా హాజరైనారు ఈ సమావేశానికి ఏపీ వీధి విక్రయదారుల రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ కర్నూలు సిటీ స్ట్రీట్ వెండర్ కమిటీ ప్రెసిడెంట్ డి .శ్రీనివాసరావు అధ్యక్షులుగా ఈ సమావేశం జరిగినది ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మునేప్ప ఏఐటీయూసీ కర్నూల్ నగర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ అలాగే సిటీ డిప్యూటీ సెక్రటరీ రామాంజనేయులు గారు మరియు వీధివిక్రయదారుల కర్నూలు నగర కార్యదర్శి కర్నూల్ స్ట్రీట్ వెండర్ కమిటీ సభ్యులుసి మహేష్ పాల్గొన్నారు వీధి విక్రయిదారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వీధి విక్రయిదారులు వీధి వీధి మరియు బస్టాండు రైల్వే స్టేషన్ కలెక్టర్ ఆఫీస్ ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర హాస్పిటల్ మొదలగు ముఖ్య కూడలిలో అపార్ట్మెంట్ లో తిరుగుతూ ముఖ్య కూడళ్లలో వ్యాపారాలు సాగిస్తూ రాష్ట్రానికి కేంద్రానికి ప్రత్యక్షంగా పరోక్షంగా కోట్లల్లో పన్ను రూపంగా చెల్లిస్తూ ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారిదిగా ఉండి రైతులకు ప్రజలకు వారిదిగా ఉండి వాళ్లకు అవసరమైన వస్తువులు సరసమైన ధరలకు అందిస్తున్నారు అందులో భాగంగా మీారు ముఖ్య కూడళ్లలో కూరగాయలు మరియు అరటి పళ్ళు ఆపిల్ పళ్ళు బత్తాయి పళ్ళు సపోటా సీతాఫలం తాటి నుంజలు పోరకలు మాపులు చెంబులు మహిళలకు ఉపయోగపడే రిబ్బన్లు నైటీలు చాపలు కుర్చీలు మరియు గార్డెన్లో నాటుకోవడానికి ఉపయోగపడే మొక్కలు వస్తువులు అలంకరణకు ఉపయోగపడే వస్తువులు పూసలు దండలు చెవి దుద్దులు గాజులు బొట్టు బిల్లలు మరియు మొదలగు సీజన్ పండ్లు తర్వాత పాలు మజ్జిగ సోడా తిరు బండారాలు టీ కాఫీ ఇడ్లీ దోశ మొదలగు పాలు మొదలుకొని పేపరు గ్యాస్ సిలిండర్ ఇంటింటికి సమయానికి చేర్చి వారికి సరసమైన ధరలకు ఇచ్చి మనల్ని పొందుతున్న వీరికి రక్షణ లేదు రక్షణ కోసం ముఖ్యకుడల్లో షెడ్లు నిర్మించి వీరికి వడ్డీ లేని రుణాలు సొంత పూచికచిపోయి ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరారు లేనిపక్షంలో వచ్చే నెల లోమున్సిపల్ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారుమరియు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునియప్ప మాట్లాడుతూ వీధివిక్రయిదారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి వారి కుటుంబాలకు భీమా పథకం వర్తింపజేయాలని అలాగే ఇల్లు లేని వారికి ఇల్లు ఇల్లు నిర్మించి ఇవ్వాలని వీధివిక్రయదారులకు అవసరమైన తోపుడుబండ్లు ఉచితంగా ఇవ్వాలని కోరారుఈ కార్యక్రమంలోఅన్న మల్లన్న ఇర్మియ గౌస్మియా మరియు కర్నూల్ వీధి వ్యాపారస్తులు మొదలగు వారు పాల్గొన్నారు.

# దళిత రక్షణ యాత్ర పోస్టర్ విడుదల

### సెప్టెంబర్ 22 నుండి 25 వరకు జరిగే జిల్లా జీపు జాతాను జయప్రదం చేయండి



కర్నూలు, సెప్టెంబర్ 20 విభారె న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా దళితుల, దళిత వాడల సమస్యల పరిష్కారానికై నిర్వహిస్తున్న దళిత రక్షణ యాత్ర పోస్టర్లను బుధవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న కార్మిక కర్షక భవన్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు, వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దళితులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యల పరిష్కారంతోపాటు, దళిత వృత్తిదారులకు బతుకు భద్రత, దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు, నేటికీ కొనసాగుతున్న అంటరానితనం, ప్రమోషన్లో రిజర్వేషన్లు ప్రధానమైన అజెండాలుగా ప్రతి దళిత వాడకు సమస్యను తీసుకుని వెళ్లే విధంగా ఈ దళిత రక్షణ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే కర్నూలు జిల్లాలో సెప్టెంబర్ 22 నుండి 25 దాకా జీప్ జాతా ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. 22న ఉదయం 10 గంటలకు పాత కర్నూలు పాత బస్టాండ్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమవుతున్న ఈ జీప్ జాత 25న మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య స్వగ్రామమైన పెద్దపాడు గ్రామంలోని సంజీవయ్య ఇంటిముందు ముగింపు సభ నిర్వహిస్తామన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం జరుగుతున్న ఈ యాత్రను అన్ని వర్గాల ప్రజానీకం ఆదరించి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, డి విజయమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఎం భాస్కర్, జిల్లా నాయకులు ఎన్ చక్రపాణి, వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు కే వెంకట రాముడు, కర్నూలు మండల కార్యదర్శి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఎల్లప్పకు ఘనంగా నివాళులర్పించిన ఆటో యూనియన్ సిఐటియు నాయకులు



కర్నూలు, సెప్టెంబర్ 20 విభారె న్యూస్ :×ఆటో యూనియన్ సీనియర్ నాయకులు న్యూ సిటీ ఉపాధ్యక్షులు అయిన కామ్రేడ్ బి ఎల్లప్ప నిన్న అనారోగ్యంతో మరణించారు ఆయన ప్రస్తుత నివాసము కర్నూల్ నగర పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీ అయితే× ఆయన స్వగ్రామమైన దేవనకొండ గ్రామంలో వారే స్వగృహంలో ఉంచి అంత్యక్రియలు జరిగాయి. విషయం తెలుసుకున్న ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే .ప్రభాకర్. ఆటో యూనియన్ న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి బి రాధాకృష్ణ అధ్యక్షులు హుస్సేన్ వలి చిన్న వ్యాపారస్తుల సంఘం సిఐటియు న్యూ సిటీ నగర కార్యదర్శి మహమ్మద్ రఫీ, నగర ఉపాధ్యక్షులు నబి, మల్లీ లు దేవనకొండ గ్రామంలోని ఆయన నివాసంలో వచ్చిన పార్థీవదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎల్లప్ప ఆటో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించేవాడని పేద బడుగు బలహీన వర్గాల ఐక్యతకు ఎనలేని కృషి చేశారని వారన్నారు వెంకట సెక్షన్ హాల్లో పేదలకు ఇళ్లస్థలాలు మరుగునీరు మంచినీటి సౌకర్యం కోసం ప్రభుత్వపై కార్పొరేషన్ అధికారులపై జరిగిన అనేక పోరాటాల్లో ముఖ్యపాత్ర వహించారని వారన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డుపై అనేక పోరాటాలు జరిగిన వాటిల్లో ప్రధాన పాత్రగా ఉంటూ ఎక్కడ ఆటో కార్మికునికి అన్యాయం జరిగితే అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారం చేసేవారని వారన్నారు ఎల్లప్ప మరణం వారి కుటుంబానికి ఆటో యూనియన్ కు తీరని లోటుని వారన్నారు. ఎల్లప్ప మరణాన్ని చింతిస్తూ ఆయన విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు నివాళులర్పించిన వారిలో సిఐటియు సిపిఎం నాయకులు, మద్దిలేటి, జానీ, జమ్మన్న, మున్నా తదితరులు పాల్గొని ఎల్లప్పకు ఘనంగా నివాళులర్పించారు ఆటో యూనియన్ సిటీ కమిటీ, కర్నూల్×

# జి పి ఎస్ ని ఆమోదించం.. ఏపీ టీ ఎఫ్




కర్నూలు, సెప్టెంబర్ 20 విభారె న్యూస్ :గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ రద్దు చేయకుండా దాని స్థానంలో జిపిఎస్ అమలు కోసం నేడు మంత్రివర్గంలో చేసిన తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ వ్యతిరేకిస్తుందని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ ఇస్మాయిల్ మరియు ఐ మరియానందం తెలిపారు ఒక ప్రభుత్వ ఉద్యోగి తన జీవితకాలంలో దాదాపుగా 50 శాతం ప్రభుత్వానికి సేవలందించినప్పుడు అతడి పదవి విరమణ అనంతరం తదుపరి జీవితానికి సామాజిక భద్రత మరియు ఆర్థిక భద్రత అవసరం అని అవేవీ కూడా సిపిఎస్ లో కానీ జిపిఎస్ లో కానీ ఉండవని అందుకే ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ పాత పెన్షన్ కొనసాగింపునే డిమాండ్ చేస్తుందని అన్నారు ప్రజా ప్రతినిధులు కొద్దికాలం పని చేస్తేనే వారికి పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నప్పుడు మరి తన జీవితకాలంలో 50% ఒక ఉద్యోగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వాటి అమలులో కీలక పాత్ర పోషిస్తాడు మరి అటువంటి ఉద్యోగికి పదవి విరమణ అనంతరం ఆర్థిక సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉంటుంది. కానీ గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని లేనిపక్షంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలన్నీ ఏకమై పోరాటాన్ని ఉధృతం చేస్తాయని ప్రభుత్వం ఇలానే ముందుగా వ్యవహరిస్తే రాబోవు ఎన్నికలలో ఉద్యోగ ఉపాధ్యాయులంతా ఏకమై తగిన గుణపాఠం చెబుతామని చెప్పారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని జ్యోతి దయాగ్నోస్టిక్స్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలి ఏఐవైఎఫ్



కర్నూలు, సెప్టెంబర్ 20 విభారె న్యూస్ :ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి అర్హత లేనటువంటి ఆర్.ఎం.పి డాక్టర్ల సిఫారసుల మేరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న జ్యోతి దయాగ్నోస్టిక్స్ సెంటర్ చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామ గిడ్డయ్య గారికి వినతి పత్రం ఇచ్చారు రామ గిడ్డయ్య గారిని కలిసిన వారిలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు, నగర అధ్యక్షులు బాబయ్య ,నగర నాయకులు చంటి, హుస్సేన్,బద్రి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ జ్యోతి దయాగ్నోస్టిక్స్ సెంటర్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను ప్రభుత్వాన్ని బంధనలు తుంగలో తొక్కుతూ ధనార్జన ధ్యేయంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసి గ్రామీణ ప్రాంతాల నుండి గర్భిణీ స్త్రీలకు ఎలాంటి అర్హతలు లేనటువంటి ఆర్ఎంపీ డాక్టర్ల సిఫారసుల మేరకు గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ లో నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తున్న జ్యోతి దయాగ్నోస్టిక్స్ సెంటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం జ్యోతి దయాగ్నోస్టిక్స్ సెంటర్ వారు వసూలు చేస్తున్న ధరల పట్టికను (సిటీ చాట్ ) ప్రజలందరికీ కనపడే విధంగా ప్రదర్శించాలని నిబంధన కూడా పాటించకుండా ఇష్టానుసారంగా చార్జీలు వసూలు చేస్తూ వందల్లో అయిపోయే టెస్టను వేలకు వేల వసూలు చేస్తున్నారని, అదేవిధంగా అర్హత లేనటువంటి వ్యక్తులతో కూడా టెస్టులు నిర్వహిస్తున్నారని అవును వెంటనే జ్యోతి దయాగ్నోస్టిక్స్ సెంటర్ పై సమగ్ర విచారణ జరిపించి శాఖ పరమైన చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యం కాపాడడంతో పాటు, ప్రజల దన వృధా కాకుండా చూడాలని మన డిమాండ్

## నరసాపురం గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన వినాయక చవితి వేడుకలు.



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 20 విభారె న్యూస్:- రుద్రవరం మండలంలోని నరసాపురం గ్రామంలో బుధవారం ఆర్యవైశ్య సంఘంఆధ్వర్యంలోనిర్వహించినవినాయకచవితివేడుకలు ఘనంగా ముగిశాయి. వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఆర్యవైశ్యులు వినాయకుని విగ్రహాన్ని తమ కాలనీలో కొలువు తీర్చి మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో వినాయకునికి ఇష్టమైన ఉండ్రాళ్ళు, బెల్లం చెరకు, లడ్డు, ఇతర నైవేద్యాలు ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరము విగ్రహాన్ని మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి గ్రామ సమీపంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి తరలి వెళ్లిన వినాయకులు



మంత్రాలయం, సెప్టెంబర్,20, (విభారేన్యూస్): మండలంలోని వివిధ గ్రామాలలో కొలువుదీరిన బొజ్జగణపయ్యలు బుధవారం అట్టహాసంగా నిమజ్జనానికి తరలి వెళ్లారు. ఎస్ఐ వేణుగోపాల్ రాజు కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య వినాయకులు నిమజ్జనానికి మంత్రాలయం తుంగభద్ర నదిలోకి తరలి వెళ్లారు. మంత్రాలయం మండలం లోని గ్రామలలో ఆయా కాలనీలు, ప్రధాన కూడళ్లలో కొలువైన గణపతుల 65 విగ్రహాలు తుంగభద్ర నదికి నిమజ్జనానికి అశేష భక్తవాహిణి నడుమ గణపతి బొప్పా మోరియా నినాదాలు మధ్య తరలి వెళ్లాయి.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**